# యుగయుగాలు ఆ బండ, యేసుక్రీస్తే

## (Jesus Christ, The Rock of Ages)

### ఉపోద్ఘాతం

**వాక్య భాగం:** 1 కొరింథీ. 10:1-13.

ఈ వాక్య భాగంలో కొరింథీ వరుస పత్రికలు ఒక సంక్లిష్ట రచనలో ఎలా భాగమై యున్నవో మనకు జ్ఞాపకం చేయబడుతుంది. పౌలు, దేవుని రాజ్యాన్ని ప్రకటించడానికి కొరింథుకు వచ్చినప్పుడు అపొస్తలుల కార్యములు 18వ అధ్యాయంలో ఈ పత్రికలు ప్రారంభాన్ని కలిగియున్నాయి (అపొ. కార్య. 20:25). యెరూషలేములోని పేద పరిశుద్ధుల కోసం చందా తీసుకుని పౌలు మరియు పలు సంఘాల నుండి వచ్చిన సహోదరులు కొరింథును విడిచినప్పుడు అపొ. కార్య. 20:2-6లో రచన ముగించ బడుతుంది (2 కొరింథీ. 8:16-24; రోమా 15:25-27). ఈ కథ సమయానికి తగ్గట్లుగా కూర్చబడి భౌగోళిక కేంద్రితమై వుంది. 1వ భాగంలో, ఒకటవ పాఠాన్ని చూడండి. అక్కడ ఇతివృత్తం మరియు ఇతివృత్త తీర్మానం వుంది. అలాగే అక్కడ ఒక కథా నాయకుడు, విరోధి మరియు ఒక్కొక్కరి పక్షం వహించేవారు ఉన్నారు. 1వ భాగంలో, రెండవ పాఠంలో ఉపోద్ఘాతాన్ని చూడండి.

మనం ఒకేసారి రచనలను మూడు స్థాయిల్లో చదువుతాం. **మొదటిది** వ్యక్తి గత లేదా సంక్లిష్ట అధ్యయనం; అయిననూ, యేసు ద్వారా దేవుడు ఏం చేస్తున్నాడు అను సందర్భములో **తర్వాత స్థాయి**లో మనం వృత్తాంతమును వ్యాఖ్యానించాలి. కొరింథులో అపొస్తలుడైన పౌలుతో మన ప్రభువైన యేసుక్రీస్తు ఏం చేస్తున్నాడు? ఆయన పౌలును దేవుని రాజ్యాన్ని ప్రకటించడానికి పంపించాడు (అపొ. కార్య. 18:9-11; 26:15-16). ఈ కథలో దేవుడు ఇప్పుడు మరియు ఇక్కడ ఏం చేస్తున్నాడు మరియు ఆయన మానవ జాతిని సృష్టించడంలో ఆయన ఉద్దేశం యొక్క సందర్భములో ఉన్న సంబంధాన్ని మనం **హెచ్చైన స్థాయి**లో వెదుకుతాం. అన్ని జాతుల వారిని ఆశీర్వదించాలని దేవుడు అబ్రాహాముకు చేసిన తన వాగ్దానాలను (ఆది. 12:1-3) ఆయన నెరవేర్చటమే కొరింథులో ఆయన చేస్తున్నపని. "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను" (ఎఫెసీ 1:3). కొరింథులో దేవునికొక సంఘమును నిర్మించుటకు యేసుతో కలిసి పనిచేస్తూ పౌలు దేవుని రాజ్యాన్ని బోధించాడు (అపొ. కార్య. 19:6; ఎఫెసీ 1:22, 23; 2:15-22). ఆ ఆశీర్వాదాలు ఏమిటంటే వారు ఆయన సంఘంలో సభ్యులు కాగలరని -అంటే "క్రీస్తునందు" ఆయన బయటికి పిలిచిన ప్రజలుగా ఉండగలరనేవే వున్నాయి. ఉత్తీర్ణులైన ఈ సంఘసభ్యులు తీర్పుదినమున స్వాస్థ్యము పొందుటకు దేవుని నిత్య రాజ్యంలో ఆయన యొద్దకు తీసుకొని రాబడతారు (1 కొరింథీ. 15:24; 2 కొరింథీ. 6:18). 1వ భాగంలో "కాలాన్ని నిత్యత్వంలోకి సర్దుట" అనే ఐదవ పాఠాన్ని దయచేసి మరలా చూడండి.

మనం ఒక పత్రికను చదువుతున్నాం గనుక దానిని వ్రాసిన రచయిత శైలిని అనుసరించటం అవసరం. 4వ భాగం, రెండో పాఠంలో 5వ సంగతిని దయచేసి మరలా చూడండి. సాహిత్యపరమైన విశ్లేషణను చేస్తున్న సమయంలో మనం అతి ప్రాముఖ్యంగా అడగాల్సిన ప్రశ్న ఏమిటంటే, "రచయిత ఇక్కడ చెప్పింది ఎందుకు చెప్పాడు?" ఇది పత్రికలో ఎలా పని చేస్తుంది? ఇది పత్రిక ఉద్దేశానికి ఎలా సహాయం చేస్తుంది? కాబట్టి, మనం ఈ ప్రశ్నల్ని మన వాక్య భాగం నిమిత్తం అడుగుతాం.

### పాఠం

మనం గుర్తుంచుకోవాల్సిన మరొక సూత్రం ఉంది. గ్రహీతలకు ఏం తెలుసో మనం వాటిని తప్పక తెలుసుకోవాలి. మన వాక్య భాగంలో ప్రస్తావించబడిన అంశాలను గూర్చి అన్యులు ఎక్కువగా ఉన్న ఈ సంఘానికి పౌలు ఏం బోధించాడో అర్థం చేసుకోవడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. వారి క్రొత్త జన్మ కోసం వారిని సిద్ధపర్చేలా ఈ సమాచారంలో ఏ భాగాన్ని అతడు బోధించాడు అనే దానిని గూర్చి మనం ఆలోచించాలి. వారు తప్పక బోధింపబడాలి అని అతడు తలంచినట్లుగా వారి మనస్సులను మరియు హృదయాలను ఆత్మీయంగా సిద్ధపరచటానికి అతడు ఏం బోధించాడు (1 కొరింథీ. 3:1, 2)? "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని" అతడు చెప్పినప్పుడు ఒక ప్రశ్న వచ్చింది, "వారికి పాత నిబంధనలో వ్రాయబడిన దానిని గూర్చి అతడు ఎంతవరకు బోధించాడు?" (1 కొరింథీ. 4:6). ఆ సమయంలో క్రొత్త నిబంధన వ్రాయబడుతున్న ప్రక్రియలో ఉందే కాని ఇంకా పూర్తి కాలేదు. మనం ఎదుర్కొనే ఒక్కొక్క అంశాన్ని వివరంగా అధ్యయనం చేయలేము, కాని ఒకటో శతాబ్ద విద్యా కార్యక్రమం యొక్క స్థాయిని గూర్చి జాగ్రత్తగలవారమైయుండాలని కోరుతున్నాం. కొరింథులో ఉన్న సంఘసభ్యులు అజ్ఞానులు కారు (1 కొరింథీ. 10:1).

పాతనిబంధనలో దేవుని కథ కాలము మరియు స్థలము ఏర్పాటులో ఉంది; అయినప్పటికి, "వాగ్దాన పిల్లల కొరకు" ఈ కథలో ఆత్మీయ మూలకం ఉంది. వారు మరియు క్రైస్తవులు దేవుని నిజ ఇశ్రాయేలు (రోమా 9:8; గలతీ. 4:31; 6:16; ఫిలిప్పీ. 3:3). మోషే చేతి ద్వారా దేవుడు సముద్రమును దాటించిన ప్రజలు, అబ్రాహాము భౌతిక సంతానము (ఆది. 12:1-3). "అబ్రాహామున కును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు - సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే - నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు" (గలతీ. 3:16) అని పౌలు గలతీయులకు సూచించినట్లు, అబ్రాహాము సంతానము ద్వారా దేవుడు చేసిన వాగ్దానములలో వారి విశ్వాసము ద్వారా కొద్దిమంది

కదిలింపబడ్డారు (ఆది. 15:4-6). "వాగ్దాన పిల్లలు" భౌతిక ఇశ్రాయేలుతో పాటు ప్రయాణించారు. వారందరూ మోషే కొట్టిన బండనుండి ప్రవహించిన నీటిని త్రాగారు (సంఖ్యా. 20:11) అయినప్పటికి, ఆత్మీయ ఇశ్రాయేలు కూడ "తమ్మును వెంబడించిన ఆత్మసంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే" (1 కొరింథీ. 10:4). "అయితే వారిలో ఎక్కువ మంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి" (1 కొరింథీ. 10:5).

ఇప్పటికే, పౌలు 5-8 అధ్యాయాలలో రెండు అంశాలు అనగా లైంగిక దుర్నీతి మరియు విగ్రహారాధనను పరిచయం చేశాడు. ఈ వాక్య భాగాన్ని అతని పత్రికకు పౌలు ఎందుకు కలిపాడు? అని మనం అడుగ వచ్చును. ఇశ్రాయేలీయులను గూర్చిన ఈ వాస్తవ కథలు, 1వ కొరింథీ పత్రికలో అతడు పనిచేస్తున్న దానిని గూర్చి ఒక హెచ్చరికగా పని చేసాయి. సంఘము పాత నిబంధన ప్రతులను కలిగియుందనేది స్పష్టం. వారు ఈ వృత్తాంతాలను పంచ కాండములలో చదువుతారు (నిర్గమ. 32:5, 6; సంఖ్యా. 14:29; 25:1-9). యూదా సభ్యులు ఒక ప్రతిని కలిగియుంటారని మనం గట్టిగా చెప్పగలం. ఒకవేళ వారి దగ్గర లేకపోయినా, వారు స్థానిక సమాజ మందిరంలో కనుగొనగలిగి వుంటారు. అలాగే పౌలుకున్న అపొస్తలత్వపు స్థితిలో సమానంగా ఉండాలని కోరుకున్న ప్రజలు కూడా ఒక ప్రతిని కలిగియుండి వుంటారు. గతంలో విగ్రహారాధకులుగా ఉన్న సభ్యులపై ఇది వారికి కొంత లాభాన్ని చేకూర్చి ఉంటుంది (2 కొరింథీ. 11:22; 1 కొరింథీ. 5:1, 11).

అయినా సరే, సంఘంలో వారికి అన్వయించునట్లు మెచ్చుకోవడానికి సరి పోయేంత వ్యాఖ్యానాన్ని కలపకుండా అతడు ఇంకా పలు ఇతర అంశాలను ప్రస్తావించాడు. వాగ్దాన సంబంధులైన యూదా పిల్లలు తమకు ఎలా పితరులో సంఘానికి తప్పకుండా సమాచారం అందించబడి వుంటుంది మరియు వారు తప్పక అర్థం చేసుకుని వుంటారు (1 కొరింథీ. 10:1). క్రొత్త జన్మ యొక్క చివరి ప్రక్రియలో, బాప్తిస్మమందు క్రీస్తును ధరించిన అదే సమయంలో వారు అబ్రాహాముకు మరియు దేవునికి బిడ్డలుగా ఎలా మారారో గలతీ క్రైస్తవులకు తెలుసు (గలతీ. 3:26-29). వారు సంఘమైన "వాగ్దాన ఇశ్రాయేలు" యొక్క సంపన్న వేరులోనికి అంటు కట్టబడ్డారు (రోమా 11:17-21). నజరేయుడైన యేసే క్రీస్తని విశ్వసించిన అన్ని జాతుల ప్రజలతో యేసుక్రీస్తు నందు దేవుని సంఘమును నిర్మించాడు. ఈ ఒప్పుకోలే బండ అని యేసు చెప్పాడు (మత్తయి 16:13-19). ఈ సంఘము క్రీసున్తు రాజు మరియు ప్రధాన యాజకునిగా ఒప్పుకొనిన పాపులతో కట్టబడినది (అపొ.కార్య. 2:29-39). మనము సాతాను రాజ్యములో నుండి పిలువబడి, దేవుని రాజ్యములోనికి మార్చబడ్డాము (కొలొస్స. 1:13, 14). దేవుని రాజ్యపు తాళపు చెవి అపొస్తులులకు ఇవ్వబడినది, వారు దానిని మొదట అపొ.కార్య. 2:1-4లో ఉపయోగించారు.

10:1-5లో ఉన్న పూర్తి ఆలోచన, భౌతిక ఇశ్రాయేలుకు అలాగే అన్యులకు మెస్సీయా అంటే ఏం అనుకొంటున్నారో అను దాని చుట్టూ ఉంటుంది. ఆదామునందు మానవాళి పతనం జరిగినప్పటి నుండి భూమి మీద జీవించిన "విశ్వాస ప్రజల" కోసం దేవుడు వాగ్దానం చేసిన వాగ్దానాలన్నీ ఇప్పుడు వారివిగా చేసినట్లు క్రీస్తు అర్థమయ్యాడు (హెబ్రీ. 11:39, 40). దేవుడు వారికి మరియు యూదులకు మధ్య ఉంచిన గోడ నాశనం చేయబడిందని అన్యులకు అర్థమయ్యింది (ఎఫెసీ. 2:11-22). అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానాలన్నీ ప్రజలందరూ సమానంగా పంచుకోవటానికి వున్నాయి (ఎఫెసీ. 3:6).

సిలువ మీద యేసు మరణం "విశ్వాస ప్రజల" స్థితిని "పరలోక సంగతుల నకలు" హోదా నుండి పరలోక సంగతులుగా కదిలించింది. దేవుని పరిశుద్ధాత్మ వారిలో నివసిస్తాడు (హెబ్రీ. 9:23; గలతీ. 4:4-7; ఎఫెసీ. 2:6). మోషే ధర్మశాస్త్రం స్వభావంలో ఆత్మీయమైనదే కాని అది కేవలం ఒక పాపిని ఖండిస్తుంది (రోమా 3:19, 20; 7:14). క్రీస్తు యేసునందున్న జీవమునిచ్చు ఆత్మ నియమం, క్రొత్త జన్మ మరియు విశ్వాసమూలంగా నీతిమంతునిగా తీర్చబడటం నమ్మకస్తుడైన ప్రతి క్రైవునిలో దోషారోపణ, భయములేని పరిసరాలను వృద్ధిచేస్తుంది (రోమా 8:1-8). మన వాక్య భాగంలోని ఈ మొదటి ఆలోచనను గూర్చి పౌలు ఏం వ్రాస్తున్నాడో దానిని పేతురు మన కోసం మరింతగా 1 పేతురు 1:10-12లో వివరించాడు. నజరేయుడైన యేసే క్రీస్తని, దేవుని కుమారుడని పేతురు ఒప్పుకోలే "బండ." ఈ బండపై నేడు ప్రపంచమంతట యేసు దేవుని సంఘమును కడుతున్నాడు (మత్తయి 16:13-19). పేతురు బండ కాదు, అతని ఒప్పుకోలు ఇంకా శక్తివంతంగా వుంది. కొరింథీయుల క్రొత్త జన్మకు ముందు మరియు తర్వాత దీనిలోనిది ఎంత వరకు వారికి బోధించ బడింది? మనం ఖచ్చితంగా ఊహించాలి, అదేమిటంటే వారు కనీసం పనిచేసే తెలివిని కలిగియుంటారు గనుక పని చేసే విశ్వాసాన్ని కూడా కలిగి యుండగలరు.

ప్రతి ఒక్క లేఖనభాగం ఒక ఆలోచనను రూపొందిస్తుంది. ఈ ఆలోచన పత్రికలోని రచయిత యొక్క ఉద్దేశానికి సహాయం చేసేలా పని చేస్తుంది. 10:1-5లోని ఈ లేఖన భాగం యొక్క శక్తి ఐదవ వచనంలో కనబడుతుంది. మరలా పాపంలో పట్టబడిన ప్రజలు వారు తమ పాపాలను గూర్చి పశ్చాత్తాపపడనంతవరకూ వారు ఆయనతో సహవాసంలో ఉండరు. ఐగుప్తును విడిచిపెట్టిన ఇశ్రాయేలీయులు మోషేలోనికి బాప్తిస్మం పొందారు, బానిసత్వమునుండి వారు విడిపింపబడ్డారు. కాబట్టి వారు దేవుని కుటుంబంగా అభివృద్ధి చెందడానికి స్వేచ్ఛ కలిగియున్నారు (నిర్గమ. 4:22). "అయితే వారిలో ఎక్కువ మంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి" (1 కొరింథీ. 10:5). "ఒక్కసారి కృపలో ఉంటే ఎల్లప్పుడూ కృపలో ఉన్నట్లే"

అనేది జీవిత సూత్రం కాదు. ఈ లేఖన భాగముయొక్క ఉద్దేశం దీనికి పూర్తి విరుద్ధం; ఇశ్రాయేలీయులందరూ విడిపింపబడ్డారు, అయితే అనేకులు దుర్నీతి, విగ్రహారాధన వలన వారి స్వేఛ్ఛను కోల్పోయారు.

తరువాత ఆలోచన 10:6-10లో కనుగొనబడుతుంది. ఈ వాఖ్యభాగములో మనం, స్వేఛ్ఛను వదులుకొన్న ప్రజలతో దేవుడు ఎందుకు సంతోషముగా ఉండడో తెలుసుకొంటాము. దేవుడు ఇష్టపడనిదేదైనా "చెడుతలంపులు" అను శీర్షిక క్రిందకు వస్తుంది. మనం లైంగిక దుర్నీతి మరియు విగ్రహారాధనను గూర్చి చదివాము. ఈ వాఖ్యభాగములో మనం మరిరెండు చెడులతో అనగా "దేవుని శోధించుట" మరియు "సణుగుట"ను గూర్చి హెచ్చరింపబడ్డాము. "వారు ఆశించిన ప్రకారము మనము **చెడ్డ వాటిని** ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి." గ్రీకు క్రియా పదం "ఎపితుమెవో" (epithumeo) అనేది "ఆశించకుండునట్లు"గా తర్జుమా చేయబడింది. అలాగే ఇది (KJV) లో దురాశగా చెప్పబడింది. "ఆదామునందు" పరిపక్వతచెందిన ప్రజలందరూ దురాశపరులు (ఎఫెసీ. 2:1-3). క్రైస్తవులందరూ ఇంకా ఆదాములో ఉన్నారు గనుక దురాశకు లోనయ్యే అవకాశం ఉంటుంది (1 కొరింథీ. 15:45-50; రోమా 13:14). లేఖనాలలో "మంచి" అనేది రెండు గ్రీకు పదాల నుండి తర్జుమా చేయబడింది; కాలోస్ (kalos) అనగా గుణంలో మంచి మరియు అగతోస్ (agathos) అనగా లాభదాయకమైనది. చెడు అనేది ఈ లేఖనంలో కాకోస్ (kakos) నుండి తర్జుమా చేయబడింది. ఇది పూర్తిగా మంచి అనే దానికి వ్యతిరేకంగా ఉంటుంది. మంచిది కానిది ఏదైనా సరే అది చెడ్డదే. ఆదాము, హవ్వలు నిబంధన మీరిన తరువాత మానవ జాతి మంచి చెడుల తెలివి పొందింది (ఆది 3:22). మనం ఇప్పుడు మంచి చెడులను విచారించు భాద్యతను కలిగి ఉన్నాము (హెబ్రీ 5:14).

క్రైస్తవ్యం ఒక్కటే "శరీరేచ్ఛానిగ్రహ విషయములో" విలువను కలిగి వుంది (కొలొస్స. 2:23). ఒక వ్యక్తి అతని పవిత్ర భక్తి నుండి స్వంత దురాశ (చెడు కోరిక) చేత "ఈడ్వబడే" దానిని గూర్చి యాకోబు హెచ్చరించాడు. ఎందుకంటే. మనం మరులు కొల్పబడు విషయాలకు లొంగిపోయే వారంగా వున్నాం. దురాశ మరులు కొల్పబడటం (ఏర్పాటు) కలుసుకున్నప్పుడు మరియు కలిసి పనిజేసినప్పుడు ఒకటి గర్భం ధరించబడుతుంది. క్రైస్తవులు మన జీవితాలలో పాపానికి జన్మనిస్తారు. యాకోబు 1:13-15 చూడండి. మన పాపం మన మీద ఏలుబడి చేస్తుంది. తర్వాత ఫలితం ఆత్మీయ మరణమే. మనం దేవుని నుండి వేరుచేయబడ్డాము; తత్ఫలితముగా, క్రీస్తు నందు నీతిమంతులుగా తీర్చబడి మనం ఆనందించిన నాణ్యమైన జీవితం మరణం అయింది. క్రైస్తవులందరూ నీతిమంతులైన పాపులు, కాని నీతిమంతునిగా తీర్చబడటం అనేది లేకపోతే మన జీవిత నాణ్యత చెడ్డదిగా ఉంటుంది (రోమా 5:21; 1 కొరింథీ. 15:55-58).

"ప్రభువును శోధించటం" మరియు "క్రీస్తును శోధింపక యుందము" అంటే ఏమిటి? క్రీస్తు అనే మాట "క్రిస్టోస్" (christos) అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. సంఖ్యా. 21:4-9లో నమోదు చేయబడిన వృత్తాంతాన్నే పౌలు చెప్పాడు. "మార్గాయాసము చేత జనుల ప్రాణము సొమ్మసిల్లెను. కాగా ప్రజలు దేవునికిని మోషేకును విరోధముగా మాటలాడిరి." వారు ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించ బడినప్పటికీ కూడా "ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులో నుండి మీరు మమ్మునెందుకు రప్పించితిరి?" అని వారు అడిగారు. శ్రమలు వచ్చినప్పుడు సొమ్మసిల్లిన ప్రజలకు ఇది ఒక ఇష్టమైన ప్రశ్న. ఇశ్రాయేలీయుల ప్రశ్నలో చేర్చబడిన నిందారోపణ ఒక అబద్ధం. మన ప్రభువైన క్రీస్తును మనం ఏ మాత్రం శోధించకూడదని పౌలు మనకు చెప్పింది వారి ప్రశ్న మరియు సణుగుల గురించే. 1 కొరింథీ. 7:17-24లో ఇదే విధమైన ఒక పరిస్థితి చెప్పబడింది. దేవుని పట్ల క్రైస్తవుని బాధ్యత మనం క్రైస్తవులయిన సమయములో ఏ స్థితిలో ఉన్నామో, జీవితంలో అలా ఉండటమే; లేకపోతే మనం విషయాలను సమాధానకరముగా మార్చలేము. ఒకటి మనం చేయకూడనిది ఏమిటంటే దేవుణ్ని నిందించటం. పాపం నుండి మరియు మరణం నుండి విడిపించబడటం చాలు ఎందుకంటే యేసు మన కోసం చనిపోయాడు. ఇప్పుడు మనం ఆయనకు దాసులమవుదాం. సణిగిన వారు చూసి స్వస్థత పొందేలా మోషే ఎత్తిన పాామువలె ఆయన తనను తాను కనుపరచుకొన్నాడు (యోహాను 3:13-15).

సణగటం, ("చాలా వేడిగా వుంది," "చాలా చల్లగా వుంది," "నాకు ఏ అదృష్టం లేదు"), గత కాలములో చాలా మంది ప్రజలకు దేశీయమయింది (అలవాటయింది). ఇది "అసూయ మరియు కలహం"అనే అనారోగ్యపు వైఖరిని పెంచి పోషిస్తుంది. 1 కొరింథీ. 3:1-3 చూడండి. మన భౌతిక స్థితిని గూర్చి మనం సాకు చెప్పుకోవడానికి అవకాశాన్ని కలిగియున్నప్పటికినీ, క్రైస్తవులకు ఆత్మీయ ప్రపంచంలో ఈ విషయం నిమిత్తం సాకు చెప్పడానికి వీలు లేదు. "సమస్తమును మీవి. పౌలైనను అపొల్లో యైనను, ప్రస్తుతమందున్నవియైనను రాబోవునవియైనను సమస్తమును మీవే. మీరు క్రీస్తు వారు; క్రీస్తు దేవునివాడు" (1 కొరింథీ. 3:21-23). మనం మనుష్యులను గూర్చి అతిశయపడము మన జీవితంలో మనం ఉన్న స్థితిని గూర్చి సణుగుకోము.

ఈ లేఖనములో (10:11-13) తరువాత ఆలోచనను అర్థం చేసుకొనుటకు, వారి క్రియల సంపూర్ణ అర్థాన్ని మనం ఎరిగియుండాలి. 11. వ. వచనములో ఒక గొప్ప ఆలోచన పరిచయం చేయబడినది. "యుగాల నెరవేర్పు" వచ్చింది. ఆది ఏకరీతిగా ఉన్న ప్రకటన. యుగాల లెక్కింపులో 6 వేల నుండి 60 లక్షల సంవత్సరాల వరకు ఉన్న సంఖ్య మనం వింటాం. ఆ ఇతర యుగాలన్నిటిని గూర్చిన నెరవేర్పయిన యుగాంతమందు మనం జీవిస్తున్నామని తెలుసుకోవడంలో సంఖ్యకు ఏ విధమైన ఆవశ్యకతా లేదు. దేవుని దృష్టిలోని నెరవేర్పు కేవలం ఒక్క విషయాన్ని

గూర్చే. యుగాల ప్రారంభమునకు ముందు ఆయన మనస్సులో కలిగియున్నది అదే. యేసు పరలోకానికి తిరిగి వెళ్లిన తర్వాత మొదటి పెంతెకొస్తు దినమున ప్రవేశపెట్టబడిన ఈ అంత్య దినాలలో మర్మమైయున్న దేవుని జ్ఞానం నెరవేర్చబడుతుంది (అపో. కార్య. 2:1). "దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడి యున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు" (1 కొరింథీ. 2:9, 10). "మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతము వరకు ఆయన మిమ్మును స్థిరపరచును" (1 కొరింథీ. 1:8). ఇంత కంటే ఎక్కువ మేం చెప్పము, ఎందుకంటే, ఈ "యుగాలలో" మానవాళితో దేవుడు ఏం చేసాడో దానిని గూర్చి ఒక గ్రంథం వ్రాయబడగలదు. అది వ్రాయబడింది. అదే బైబిల్ అని పిలువబడుతుంది.

"తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (1 కొరింథీ. 10:12). తల్లిదండ్రులు తరచూ ఈ రకమైన మాటను పిల్లలకు చెప్తుంటారు. మన తలిదండ్రులు చెప్పాలనుకొన్నదేమిటంటే - విషయాలు కనబడుతున్నట్లుగా ఉండవు కాబట్టి జాగ్రత్తగా వుండాలి. బహుశా అలాంటి సందర్భంలోనే ఇది వ్రాయబడింది (1 కొరింథీ. 4:14, 15). అతిశయ కారణం మరల కార్యరూపం దాలుస్తుంది (1 కొరింథీ. 1:31). వారి ఆత్మీయ జీవితానికి ఏం జరుగు తుందో వారు గ్రహించలేక పోయారని చెప్పబడింది. వారు మనుష్యుల చుట్టూ తిరగటం ప్రారంభించారు కాబట్టి వారు సమస్యలో పడ్డారు. బహుశా అది క్రింది విషయాల ఆధారంగా విశాల భావాలను కలిగియుండి ఉంటుంది.

"సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు." "సాధారణముగా మనుష్యులకు" అనే మాట "ఆంత్రపినోస్" (anthropinos) నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థం ఏమిటంటే -మానవుడు (human). మానవాళి అని మనం చెప్పేటప్పుడు మన భావం ఇదే, మానవుని పద్ధతి....? మానవునికి సర్వసాధారణమైన దేమిటి? దాని అర్థం మనం ఉన్న విధానం: మన నాలుగు సామర్థ్యాలు, పొందిన వరాలు మరియు స్వాభావిక అవసరతలు. 2వ భాగం, ఒకటవ పాఠాన్ని చూడండి. ఆయన ఉద్దేశం కొరకు, రెండు భాగాలుగా దేవుడు మనల్ని సృష్టించిన పద్ధతి, సాధారన మానవుని లాంటి పిల్లల్ని కనాలని (2 కొరింథీ. 4:16; 6:18). మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చాయి, ఇప్పుడు అవి ఆదాము శరీరంలోని "పతనమైన మానవుని"లో ఉంచబడ్డాయి (15:22,54). మానవాళి సాతాను వలన శోధింపబడగల వారు (2 కొరింథీ. 2:10, 11). దేవుడు మనల్ని సృష్టించిన రీతిలోనే ఆయన మనతో పని చేస్తున్నాడు. సాతాను కూడా దేవుడు మనల్ని సృష్టించిన విధానంలోనే మనతో పని చేస్తాడు. దేవుడు మనల్ని సృష్టించిన విధానంలో మనతో మనం పని చేసుకోవాలి.

మనం శోధింపబడగలం. దీనికి గ్రీకు పదం ఏమిటంటే -"పైరజొ" (peirazo). దీని అర్థమేమిటంటే మంచి భావంలో శోధించటం, ప్రయత్నించటం మరియు ఋజువు పర్చటం. యేసు శోధింపబడ్డాడు (హెబ్రీ. 1:8). మానవునికి సాధారణమైన పద్ధతిలో సాతాను యేసును శోధించటానికి ఎలా అనుమతించబడ్డాడో గమనించండి. వాడు యేసు భౌతిక శరీరంలోని స్వాభావిక అవసరతలను మరియు ఆయన మహిమ కొరకైన ఆత్మీయ అవసరతలను చూపించాడు (మత్తయి 4:1-11). అపవాది దేవుణ్ని శోధింప (పరీక్ష) కూడదని యేసు వాడితో చెప్పాడు. సాతాను శోధకుడు (1 థెస్స. 3:5). సాతాను శోధించటానికి వాడికిష్టమైన ప్రాంతము మానవ సంతృప్తికొరకు దేవుడిచ్చిన మానవ అవసరతలైన -ఆహారం, లైంగికవాంచ మరియు భద్రతను తృప్తిపరచుకొను సందర్భము (1 కొరింథీ. 6:13; హెబ్రీ. 2:15). సాధారణమైన దాని కంటే ఎక్కువగా ఇతర మార్గాలలో మనల్ని శోధించటానికి సాతానును దేవుడు అనుమతించలేదు. మరొక మాటలో చెప్పాటంటే, మనం కొన్ని సినిమాలలో చూసే విధంగా మాయాజాల శక్తులు వాడికి లేవు. వాడు హ్యారీ పోటర్ లాంటి వాడు కాదు.

"దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంత కంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతే కాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును" (1 కొరింథీ. 10:13). మనం చెడు చేత శోధింపబడినప్పుడు మనం ఆయనకు అవకాశమిస్తే ఆయన దీనిని చేస్తాడు (2 కొరింథీ. 6:16-18). ఆయన మనకు సహాయం చేసే గొప్ప మార్గాలలో ఒకటి మనం ఆయన వాక్యాన్ని చదివేటప్పుడు ఆయన మనతో చెప్పే విషయాలే. అలాగే దేవుడు మన శోధనను మన ఆత్మీయ అభివృద్ధి సాధకముల కోసం కూడా ఉపయోగిస్తాడు (యాకోబు 1:2-4).

## చర్చ కోసం ప్రశ్నలు

1. పాఠ్య భాగంలో ఉన్న కొన్ని అంశాలను పేర్కొనండి.
2. కొరింథీ సంఘంలోని అన్యజనులు అబ్రాహామును తమకు పితరునిగా భావిస్తున్నారని మనం ఎందుకు నమ్మవచ్చును?
3. పాత నిబంధనలోని కొన్ని నిర్దిష్టమైన భాగాలను గూర్చి సంఘమంతా తెలియని వారు కాదని మనల్ని ఆలోచింపచేసేది ఏమిటి?
4. అరణ్యంలో ఉన్న ఇశ్రాయేలీయులను పౌలు తన పత్రికలో పరిచయం చేయడానికి ముఖ్య కారణం ఏమైయుండగలదు?

5. సంఘంలోని యూదా సభ్యులు పౌలు ఉదాహరణలుగా ఉపయోగించిన వృత్తాంతాలను ఎందుకని తేలికగా అర్థం చేసుకున్నారు?
6. ఇశ్రాయేలీయులను పోషించిన బండగా యేసు ఎలా ఉన్నాడో వివరించండి.
7. దేవుని సంఘంలోని అన్యజనులైన సభ్యులు "వాగ్దాన ఇశ్రాయేలు" లోనికి ఎలా అంటు కట్టబడ్డారు?
8. మన వాక్య భాగంలోని మొదటి ఐదు వచనాలలో చెప్పబడిన దానిని 1 పేతురు 1:10-12లో ఉన్న లేఖనం ఎలా వివరిస్తుంది?
9. 10:1-5లో ఉన్న ఆలోచన పని చేయడానికి ఐదవ వచనం శక్తిగా ఎందుకు ఉంటుంది.
10. కాకోస్ మరియు కాలోస్ అనే గ్రీకు పదాలు ఒక దానికి సంబంధించి ఇంకొకటి ఎలా నిలబడతాయి?
11. ఈ పాఠంలో నుండి మీరు తెలుసుకున్న దురాశను గూర్చి తెలియజేయండి.
12. క్రీస్తును శోధింపకూడదని కొరింథీయులను హెచ్చరించటానికి సంఖ్యా. 21:4-9 లోని వృత్తాంతాన్ని పౌలు ఎలా వాడాడు?
13. యేసు భూమి మీద ఉన్నప్పుడు పైన చెప్పబడిన వృత్తాంతానికి తనను తాను ఎలా సంబంధింప చేసుకున్నాడు?
14. ఏ మానవ స్వభావపు విషయాలలో సాతాను ప్రజలను శోధింపగలడు?
15. "సాధారణముగా మనుష్యులకు" అని చెప్పటంలో పౌలు భావం ఏమిటి?